వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 16 అక్టోబరు 2024



ఆత్మకూరు మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో వీ5 న్యూస్ ఛానల్ సీఈఓ కడకంచి వెంకన్న తండ్రి, పోతిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ కండకంచి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మల్లయ్య మృతదేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. - వాయిస్ టుడే/యాదగిరిగుట్ట

## ఉప ముఖ్యమంత్రి భట్టి సిఫార్సు మేరకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు భారీగా పంపిణీ



ముదిగొండ మండలం అక్టోబర్ 15 వాయిస్ టుడే : ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలో మల్లెల అజయ్ అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సిఫార్సు మేరకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వనంవారి కృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరుపయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు..1. రోడ్డ కోటమ్మ ....17500/-,2. రోడ్డ సాయి......32500/-,3.పెద్దెబోయిన సుభద్ర ...60000/-,4. వట్టే వెంకటేష్......20000/-,మొత్తం 1,30,000/- విలువైన చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో అందరికీ న్యాయం జరుగుతుందని గత పదేళ్ల కేసీఆర్ పాలన లో గ్రామం పూర్తిగా వెనుకబడింది అని భట్టి విక్రమార్కని నమ్ముకొని పదేళ్లు ఎన్ని కష్టాలు పెట్టినా ఒకే పార్టీని కాంగ్రెస్ జెండా పట్టుకుని ఉండటం వలనే నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు అని అనేక రోడ్లు నిర్మాణం ఉన్నాయి అని చెప్పారు.. ఈ కార్యక్రమంలో మల్లెల అజయ్,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు, పనితి పాపారావు,కాకి వీరభద్రం, పర్ణకోల నరేష్, బత్తిని పుల్లయ్య, చెన్నూ అమ్మయ్య,గొట్ట వీరయ్య,నిరుకొండ మాధవరావు,ఏటుకూరి పిచ్చయ్య,పొదిలి నారాయణ,వట్టే జానయ్య,పెద్దిబోయిన శంకర్,గుంపుల వెంకటేష్, పనితి జాన్,దోమల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా.. యువకుడి దుర్మరణం

యాదగిరిగుట్ట అర్బన్: హైదరాబాద్ నుంచి వరంగల్ జాతీయ రహదారిపై కారు బోల్తా పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పెద్ద కందుకూరు స్టేజీ వద్ద సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన వీరమల్లు వినీత్(17) అతని నలుగురు స్నేహితులతో కలిసి కారులో హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. మండలంలోని పెద్ద కందుకూరు స్టేజీ వద్దకు చేరుకోగానే వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెట్ల పొదల్లో బోల్తాపడింది. దీంతో వినీత్ అక్కడికక్కడే మృతి చెందగా మిగతావారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడు తండ్రి భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో కూలీ బలవన్మరణం

భూదాన్‌పోచంపల్లి: అనారోగ్యం ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరి వేసుకుని వ్యక్తి బలవన్మరణం చేసుకున్న ఘటన పట్టణ కేంద్రంలోని గాంధీనగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన చెక్క యాదయ్య(60) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్నారు. భార్య చెక్క హంసమ్మ స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో పని చేస్తుంది. ఉదయం హంసమ్మ పని నిమిత్తం బయటకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో యాదయ్య ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసే సరికి విగత జీవిగా ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

కోదాడ: అపసవ్య దిశలో వెళ్తున్న స్కూటీని డీసీఎం వాహనం ఢీకొనడంతో ఓ యువతి మృతి చెందిన ఘటన పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని నయానగర్‌కు చెందిన పలివెల నాగజ్యోతి(18) ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఇంటర్ చదువుతోంది. బంధువుల స్కూటీ తీసుకొని పట్టణంలోని హుజూర్‌నగర్ పైవంతెన మీది నుంచి అపసవ్య దిశలో విజయవాడ వైపునకు వెళ్తుంది. అదే క్రమంలో విజయవాడ వైపు నుంచి డీసీఎం వాహనం వచ్చి స్కూటీని ఢీకొంది. ఈ ఘటనలో నాగజ్యోతి తలకు తీవ్ర గాయాలై మరణించింది. తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రంజిత్‌రెడ్డి తెలిపారు. యువతి ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోందని, దీంతో స్కూటీ మీద అపసవ్య దిశలో వెళ్లి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

## గుంతల్లో బైకు అదుపుతప్పి..

మణుగూరు: మణుగూరు-తిర్లాపురం రహదారిపై సోమవారం రాత్రి ఓ వ్యక్తి మృతి చెందాడు. సీఐ సతీశ్ తెలిపిన వివరాలు.. ఇసుక లారీల రాకపోకల నేపథ్యంలో రహదారిపై పెద్దపెద్ద గోతులు పడ్డాయి. ఆ మార్గంలో మునగల రవికుమార్(47) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ప్రధాన రహదారిపై ఉన్న గోతిలోకి ద్విచక్రవాహనం వెళ్లడంతో కిందపడిపోయాడు. తీవ్రగాయాలపాలైన ఆయనను ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో చనిపోయాడు. సీఐ సతీశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో యువత చిత్తు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 15: జడ్చర్ల నియోజకవర్గం పలు మండలాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అమ్మకాలు బెల్ట్ షాపులకు మద్దతుగా పలుకుతున్న ఎక్సైజ్ అధికారులు ప్రతి గ్రామంలో ఐదు నుండి పది మద్యం షాపులు ఉన్నాయి. అధిక రేటుకు అమ్ముతున్న బెల్టు షాపు వ్యాపారస్తులు అలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకొని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఒక వేళ తెలియజేసిన పట్టించుకోవడం లేదు అధికారులు ఇలా ఉండగా బెల్ట్ షాప్ యజమానులు ఆడింది ఆట పాడింది పాటగా యువతకు మద్యం షాపులు అందుబాటులో ఉండడంతో తమ ఉపాధిని కోల్పోయి బెల్టు షాపులకే పరిమితమయ్యారు. ఏ చిన్న సెలబ్రేషన్ అయినా యువత మత్తులో మునిగి తేలుతున్నారు. ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపులపై ప్రత్యేక దృష్టి సాధించి పరిమిషన్ లేకుండా మద్యం అధిక రేట్లకు అమ్ముతున్నారు. ఎమ్మార్పీ రేటు కంటే అధిక రేటు అమ్మే వారి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ప్రతి మండలానికి సుమారు 42, 45, గ్రామాలు ఉన్నాయి బెల్ట్ షాపు వ్యాపారస్తులు ఒక్క కోటర్ పైన10,బీరు పైన 20, రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు చెట్ల పొదలలో ఇతర ప్రదేశాలలో సెట్టింగ్ చేసి తాగిన మైకంలో ఒకరిపై ఒకరు గొడవ పడుతున్నారు ప్రతి మండలం నుండి ఎక్సైజ్ శాఖ అధికారులకు తమ నెలసరి ముడుపులు ముట్టడంతో చూసి చూడనట్టుగా వివరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు

## పది రోజుల క్రితం గాయాలతో బయటపడినా.. బాలుడిని వెంటాడిన మృత్యువు

### తమ్ముడిని బస్సెక్కించి వస్తుండగా ఢీకొట్టిన కారు



గరిడేపల్లి: ఆ బాలుడిని మృత్యువు వెంటాడింది. పది రోజుల క్రితం స్వల్ప గాయాలతో బయటపడినా మంగళవారం కారు రూపంలో కబలించింది. దసరా వేడుకల్లో తోటి స్నేహితులు, బంధువుల పిల్లలతో అప్పటివరకు సరదాగా ఆడుకున్నాడు. తమ్ముడితో కలిసి ఉత్సవాలలో ఆనందంగా గడిపాడు. సెలవులు ముగియడంతో తమ్ముడ్ని పాఠశాలకు పంపే క్రమంలో ప్రమాదంలో మరణించాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రాయినిగూడెం గ్రామానికి చెందిన బెక్కం అశోక్, సుష్మలకు శ్రీరాం(11), సాయిరాం కుమారులు. ఇద్దరూ హుజూర్‌నగర్‌లోని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. బస్సులో వెళ్లి వస్తుంటారు. దసరా సెలవులకు ముందు రోజు హుజూర్‌నగర్ నుంచి తండ్రితో ద్విచక్రవాహనంపై వస్తున్న శ్రీరాం పుస్తకాల బ్యాగు జారిపోతుందని పట్టుకోబోయి కింద పడిపోయాడు. అప్పుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అనంతరం సెలవులు రావడంతో ఇంటి వద్దే ఉంటూ పండగ జరుపుకొన్నారు. గాయాలు పూర్తిగా తగ్గక పోవడంతో తాను బడికి వెళ్లలేక మంగళవారం ఉదయం తమ్ముడు సాయిరాంను పాఠశాలకు పంపించడానికి అమ్మమ్మ వెంకటలక్ష్మితో కలిసి స్కూల్ బస్సు దగ్గరకు వెళ్లాడు. బస్సు ఎక్కించి అందులోని తన స్నేహితులను పలకరించి వెనుతిరిగి వస్తున్నాడు. రోడ్డు దాటుతుండగా గరిడేపల్లి వైపు నుంచి హుజూర్‌నగర్ వెళ్తున్న కారు వేగంగా శ్రీరాంను ఢీకొట్టింది. దీంతో శ్రీరాం తలకు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే హుజూర్‌నగర్‌కు అక్కడి నుంచి కోదాడకు, పరిస్థితి విషమించడంతో ఖమ్మం తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. తండ్రి అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు.

## వేర్వేరు ఘటనల్లో ఆరుగురు దుర్మరణం

పాల్వంచ గ్రామీణం: వేర్వేరు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం పాలవడంతో రహదారులు నెత్తురోడాయి. డివైడర్‌ను ఢీకొని ఇద్దరు మృతి చెందగా, బస్సు ఢీకొని మరో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. బూర్గంపాడు మండలం సొంపల్లి పంచాయతీ బుడ్డగూడెం గ్రామానికి చెందిన సొడే నరేశ్(34) తన బంధువైన సారయ్య(28)తో కలిసి పాల్వంచకు వచ్చారు. ఓ పని గురించి మాట్లాడుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో లక్ష్మీదేవిపల్లి(ఎస్) సమీపంలో విభాగినిని ఢీకొట్టారు. నరేశ్ అక్కడిక్కడే మృతి చెందగా, సారయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని పాల్వంచ ఏరియా ఆసుపత్రికి తీసుకొస్తుండటంతో మార్గంమధ్యలో మృతి చెందారు. నరేశ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు కాగా సారయ్య అవివాహితుడు. లక్ష్మీదేవిపల్లి(ఎస్) సాయిబాబా గుడి వద్ద నివాసం ఉంటున్న నాగరాజు(40) సమీపంలో ద్విచక్రవాహన ప్రమాదం చోటు చేసుకోవడంతో చూడటానికి వచ్చారు. అనంతరం రహదారి దాటే క్రమంలో బస్సు ఢీకొని మృతి చెందారు. భార్యతో పాటు పిల్లలు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

## ఇద్దరు 'పది' విద్యార్థులు..

చర్ల: చర్ల మండలం సుబ్బంపేట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. మరో విద్యార్థి పాక్షిక గాయాలతో బయటపడ్డాడు. మండల పరిధిలోని జీపీపల్లికి చెందిన ఎంబటి మురళీ కృష్ణ(16), చర్లకు చెందిన చింతలపూడి రేవంత్‌రాజ్(15), లింగాపురంపాడుకు చెందిన యాకూబ్‌లు కలిసి ఎదురుగుట్టల వైపు నుంచి చర్లకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు చర్లలో పదో తరగతి చదువుతున్నారు. ద్విచక్ర వాహనంపై వస్తూ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని అధిగమించే క్రమంలో ఎదురుగా వచ్చిన లారీ కింద పడిపోవడంతో రేవంత్‌రాజ్, మురళీకృష్ణలు అక్కడికక్కడే మృతి చెందారు.

# భక్తుల ఆదరణే శ్రీరామ రక్ష



భద్రాచలం: 'దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దివ్య క్షేత్రం అభివృద్ధికి భక్తుల ఆదరణే శ్రీరామ రక్షగా నిలుస్తోంది. గత ఏడాది రూ.79 కోట్ల ఆదాయం రాగా ఈ సంవత్సరం రూ.100 కోట్ల రాబడి స్వామివారికి వచ్చేలా ఉద్యోగులు పని చేస్తున్నారని' రామాలయ ఈఓ రమాదేవి పేర్కొన్నారు. పూర్వం నుంచి ఇప్పటి వరకు రూ.లక్ష పైబడి వస్తు, వస్త్ర, ఆభరణ, వాహన, అన్నదానం, వసతి సదుపాయం నిమిత్తం విరాళాలు ఇచ్చిన దాతలను మంగళవారం ఆహ్వానించారు. దర్శనం అనంతరం దాతలకు ఆలయానికి చెందిన మారుతీ సదనంలో ఘన సన్మానం చేశారు. స్వామివారి చిత్ర పటాన్ని అందించి వేదాశీర్వచనం ఇచ్చారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వసతి భోజన సదుపాయం కల్పించారు. ఆలయ వివరాలను ఏవీ రూపంలో తెరపై ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ 'గతంతో పోల్చితే వసతి సౌకర్యాలు మెరుగు పడ్డాయి. ఇంకా 100కు పైగా గదులను కుటీరాలను నిర్మించేందుకు అందరి నుంచి సంపూర్ణ సహకారం కావాలి. ఎంత మంది వచ్చినా అన్నదానం చేయాలని నిర్ణయించాం' అని తెలిపారు. 'రూ.12 లక్షలు చొప్పున భక్తులు ఇచ్చిన రూ.3.60 కోట్ల విరాళంతో 30 గదులున్న జానకీ సదనం ఇటీవల నిర్మించాం. ఇంకా కొన్ని గదుల నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలి. వసతి విభాగం పారిశుద్ధ్య నిర్వహణను ప్రముఖ సంస్థకు అప్పగిస్తున్నాం. భూములు ఆక్రమణలకు గురికాకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. తాగు నీటి కల్పనకు ముఖ్యమైన ప్రాంతాలలో జలప్రసాదం ఏర్పాటు చేశాం. ప్రసాదాల నాణ్యతకు ప్రాధాన్యతను ఇచ్చేందుకు దేవస్థానమే లడ్డూలను తయారు చేస్తోంది.

నాణ్యతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం కోసం ప్రయత్నిస్తున్నాం. అనుబంధ ఆలయాలను సైతం అభివృద్ధి చేస్తున్నాం. పర్ణశాలలో ఉచిత ప్రసాదాలతో పాటు ఇక నుంచి ప్రతి శని, ఆదివారాలలో అన్నదానం చేస్తాం. శ్రీరామనవమికి ఇక్కడ నిర్వహించే కల్యాణాన్ని జగమంతా వీక్షిస్తుంది. ఇలాంటి దేవుడి సేవ అదృష్టంగా భావించాలి' అని వివరించారు. 'భక్తులు కోరుకుంటే అన్ని ప్రాంతాలకు రామరథంతో వచ్చి కల్యాణాలను నిర్వహిస్తాం. గిరిజన సంప్రదాయంలో 17న రామాలయంతో పాటు అశ్వారావుపేట మండలం వినాయకపురం సమీపంలో శబరి మాత ఉత్సవాన్ని గిరిజన సంప్రదాయంలో నిర్వహించనున్నామని' తెలిపారు. స్థానాచార్యులు స్థలసాయి మాట్లాడుతూ ఆనాడు భక్త రామదాసు రాములవారికి ఆలయం నిర్మించారని ఆ తర్వాత కాలంలో రాజా తూము లక్ష్మీనరసింహదాసు దీన్ని విస్తరించారని మొదటి నుంచి ఇది భక్తుల ఆదరణతోనే అభివృద్ధి చెందుతోందని వివరించారు. ప్రధానార్చకుడు విజయరాఘవన్, ఏఈఓ భవాని రామకృష్ణారావు, ఈఈ రవీంద్రనాథ్, రామాయణ పారాయణదారు కృష్ణమాచార్యులు, ప్రసాద అవధాని పాల్గొన్నారు.

# డా. ఏ పి జె అబ్దుల్ కలామ్ జీవితం ఆదర్శనీయం

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 15 : నిర్మల్ జిల్లా కేంద్రం లోని ఈద్ గామ్ చౌరస్తా వద్ద డా. ఏ పి జె అబ్దుల్ కలామ్ ఎడ్యుకేషనల్ & వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో భారత మాజీ రాష్ట్రపతి డా. ఏ పి జె అబ్దుల్ కలామ్ 93 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ మహమ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ స్వర్గీయ ఏ పి జె అబ్దుల్ కలామ్ భారత దేశానికి నిస్వార్థ సేవ చేశారని వారి సేవలను గుర్తిస్తూ మున్సిపాలిటీ ద్వారా ఈద్ గామ్ చౌరస్తా వద్ద ఏ పి జె అబ్దుల్ కలామ్ కాంస్య విగ్రహం తో పాటు వారు కనిపెట్టిన మిస్సయిల్ నమూనా ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్లు ఇమ్రాన్ ఉల్లా, ముజాహిద్ అలీ మాట్లాడుతూ ఏ పి జె అబ్దుల్ కలామ్ నిస్వార్థ సేవలను గుర్తిస్తూ మున్సిపాలిటీ చైర్మన్ ఈశ్వర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లందరి సహకారం తో కాంస్య విగ్రహం తో పాటు మిస్సయిల్ నమూనాను తప్పకుండా అతి త్వరలో ఈద్ గామ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేస్తామని తెలిపారు. టి ఎన్ జి ఓ నిర్మల్ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ ఏ పి జె అబ్దుల్ కలామ్ రాష్ట్రపతి పదవి కే వన్నె తెచ్చారన్నారు. ముఫ్తి ఆహెసాన్ షా మాట్లాడుతూ ఏ పి జె అబ్దుల్ కలామ్ మహనీయుడని కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ అజహరుద్దీన్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అన్వర్, షబ్బీర్ అహ్మద్, కార్యదర్శులు



మహమ్మద్ మసూద్, అబ్దుల్ జావీద్, రయీస్ అహ్మద్, అబ్దుల్ వాజీద్, జరీఫ్, అంజద్, మునిసిపల్ కౌన్సిలర్లు ఇమ్రాన్ ఉల్లా, ముజాహిద్ అలీ, అబ్దుల్ సయీద్, సయ్యద్ అబ్రార్, అబ్దుల్ మతీన్, ముజాహిద్ చౌష్, అబ్దుల్ మజీద్, అన్వర్, రఫీ, మాజీ మునిసిపల్ చైర్మన్ అజీమ్ బిన్ యాహియా, టి ఎన్ జి ఓ నిర్మల్ అధ్యక్షుడు ప్రభాకర్, ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్, ముఫ్తి ఆహెసాన్ షా, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ నజీర్, మహ్మద్ బిన్ అలీ , ఎం.ఐ.ఎమ్. పార్టీ నాయకులు సయ్యద్ చాంద్ పాషా, ఇంతియాజ్, కలామ్ గుణం యూత్ మరియు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు మహమ్మద్ ఉస్మాన్, కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్, అబ్దుల్ ఖదీర్, ఎక్తా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థపకులు మహమ్మద్ ముజాహిద్ మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.